APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు — తెలుగు దినపత్రిక

అనంతపురం | శుక్రవారం 16 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 107 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

# కూటమి పార్టీల సీట్ల సర్దుబాటు ఖరారు

- స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి జాబితా వచ్చేసింది
- మొత్తం 17 కార్పొరేషన్లలో 11 టీడీపీకి, 4 జనసేనకు, 2 బీజేపీకి కేటాయింపు
- 106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలోనూ టీడీపీకి సింహభాగం
- విజయవాడ, కాకినాడ జనసేనకు.. రాజమండ్రి, అనంతపురం కార్పొరేషన్లు బీజేపీకి
- స్థానిక సమరానికి రెండేళ్ల ముందుగానే పక్కా ప్రణాళికతో సిద్ధమైన కూటమి

**అమరావతి**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి అధికార పక్ష కూటమి సమరశంఖం పూరించింది. సుదీర్ఘ చర్చలు, నియోజకవర్గాల వారీ సమీక్షల అనంతరం తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ల మధ్య మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల స్థానాల కేటాయింపు ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చింది. క్షేత్రస్థాయి బలాబలాలు, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని మూడు పార్టీల అగ్రనేతలు స్థానాల పంపకంపై తుది నిర్ణయానికి వచ్చారు. మొత్తం స్థానాల్లో సింహభాగాన్ని తెలుగుదేశం పార్టీ దక్కించుకోగా, ఆ తర్వాత స్థానాల్లో జనసేన, బీజేపీలు పోటీ చేయనున్నాయి. తాజా ఒప్పందం - మిగతా3లో



## లక్ష్యం నెరవేరింది.. నక్సలిజం ముగిసింది

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ఆయుధాలను త్యజించి జనజీవన ప్రవంతిలో కలిసిన వాళ్లు తమ జీవితాన్ని పునర్నిర్మించుకోవాలి
- ఒకప్పుడు తుపాకీ మోతలు, బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన బస్తర్ ప్రాంతంలో శాంతి పవనాలు వీచాయి
- దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడం మాత్రమే సరిపోదు
- ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది

## దేశంలో 4 కొత్త రైళ్లు, 3 పొడిగింపులు.. 12 కొత్త హాల్టులు



- దేశవ్యాప్తంగా 4 కొత్త రైలు సర్వీసులకు రైల్వే బోర్డు ఆమోదం
- ప్రయాణికుల సౌలభ్యం కోసం 3 రైళ్లను పొడిగించాలని నిర్ణయం
- మరో 12 ముఖ్యమైన రైళ్లకు కొత్తగా హాల్టింగ్ స్టేషన్ల ఏర్పాటు
- త్వరలో తేదీలను ప్రకటించనున్న సంబంధిత రైల్వే జోన్లు



## మున్సిపల్ పోరుకు వైసీపీ అభ్యర్థులు ఖరారు

- మేయర్, ఛైర్మన్ అభ్యర్థుల పూర్తి జాబితా విడుదల
- మేయర్లు, ఛైర్మన్ల పూర్తి జాబితాను విడుదల చేసిన వైసీపీ అధిష్ఠానం
- వైఎస్ జగన్ ఆమోదంతో తాడేపల్లి కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన
- జాబితాలో మహిళలు, బీసీ, ఎస్సీ వర్గాలకు గణనీయమైన ప్రాధాన్యం
- 7 కార్పొరేషన్లు, 14 మున్సిపాలిటీలు, 6 నగర పంచాయతీలకు అభ్యర్థుల పేర్లు వెల్లడి

## మనం చేసి చూపిద్దాం

- ఏషియన్ గేమ్స్ హీరోలకు ప్రధాని మోదీ కొత్త నినాదం
- ఆసియా క్రీడల పతక విజేతలతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక భేటీ
- క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపిన ప్రధానమంత్రి
- భారత్‌ను గ్లోబల్ స్పోర్టింగ్ పవర్‌హౌస్‌గా మారుస్తామని ఉద్ఘాటన
- క్రీడా మౌలిక వసతుల ఆధునికీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం
- మహిళల హాకీ, క్రికెట్, కబడ్డీ జట్ల చారిత్రక విజయాలపై ప్రశంసలు



## ఢిల్లీలో సీజేపీ నిరసన.. అడ్డుకోలేమన్న హైకోర్టు



- ఎన్నికల అవకతవకల ఆరోపణలపై సీజేపీ నిరసనకు ఢిల్లీ హైకోర్టు అనుమతి
- కన్నాట్ ప్లేస్‌లో ఆందోళనను నిలువరించాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- సీజేపీ ఆందోళనలో పాల్గొననున్న ఆమ్ ఆద్మీ పార్టీ
- ఇండియా కూటమి సైతం ఇదే అంశంపై పోరాటం



## జగన్‌కు బిగ్‌షాక్

- అక్రమాస్తుల కేసులో రోజువారీ విచారణ షురూ
- జగన్ అక్రమస్తుల కేసులో ఈడీ పిటిషన్లపై సీబీఐ కోర్టు రోజువారీ విచారణ
- అరబిందో, హెటిరో సంస్థల కేసులో జగన్ డిశ్చార్జ్ పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టింది.
- ప్రధాన నిందితుడు జగన్ దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌పై ఆయన తరపు న్యాయవాది అశోక్ రెడ్డి వాదనలు

## ప్రతి గ్రామాన్ని ఉపాధి కేంద్రంగా మార్చడమే ధ్యేయం

- సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా.. ఇదే మా విధానం: సీఎం చంద్రబాబు
- విజయవాడలో జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు
- గ్రామీణ మహిళల ఉత్పత్తుల కోసం 'స్వయం ఏపీ' బ్రాండ్ ఆవిష్కరణ
- మహిళలను సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు
- రాబోయే ఐదేళ్లలో మరో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తల తయారీకి ప్రణాళిక



**అమరావతి**

మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, సంపద సృష్టికర్తలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, గ్రామీణ మహిళల నైపుణ్యాలకు, ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో వేదిక కల్పిస్తున్న జాతీయ సరస్ మేళా-2026ను విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. దసరా శరన్నవరాత్రుల వేళ ఇంద్రకీలాద్రి సాక్షిగా ఈ మేళా నిర్వహించడం నగరానికి మరింత శోభను తెచ్చిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి, ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన - మిగతా3లో

## 'సర్' వివాదం.. 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 'స్పెషల్ సమ్మరీ రివిజన్'

- తెలుగు రాష్ట్రాలకు త్వరలో ప్రకటన
- ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై తీవ్ర వివాదం
- 17 రాష్ట్రాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్‌కు ఈసీ ఆదేశం
- 2027 జనవరి 1ని అర్హత తేదీగా నిర్ణయించిన ఎన్నికల సంఘం
- ఏపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు తర్వాత షెడ్యూల్ ప్రకటన

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ



అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


## ప్యాకేజ్డ్ తాగునీటి నాణ్యతపై ప్రత్యేక నిఘా పెట్టాలి!



......ప్రతి జిల్లా కేంద్రంలో ఆధునిక నీటి, ఆహార పరీక్షా ప్రయోగశాలలు ఏర్పాటు చేయాలి

......రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి. సురేష్ కుమార్ డిమాండ్

# 6 వే హైవేలో ... జల్సా జర్నీ..!!

.....6 లైన్ ల విస్తరణతో ... ఆడుతూ పాడుతూ హైవే ప్రయాణం..!!

.....జాతీయ రహదారి-44 విస్తరణతో ప్రయాణం మరింత సులభతరం

....జిల్లాలో 77 కిలోమీటర్ల మేర ఆరు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే అభివృద్ధి

.....స్థానిక ప్రయాణాలకు ఇబ్బందులు లేకుండా ఇరువైపులా సర్వీస్ రోడ్లు

.....ప్రస్తుతం డీపీఆర్ దశలో ప్రాజెక్టు.. .....జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్








**పుట్టపర్తి, అక్టోబర్ 15: తెలుగు స్వరం.** జాతీయ రహదారి-44 (చీఎ-44) విస్తరణలో భాగంగా జిల్లాలో 77 కిలోమీటర్ల మేర ఆరు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కర్నూలు నుంచి కోడుకొండ వరకు మొత్తం 243 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో హైవేను ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు.

**ఆరు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే**

బెంగళూరు--హైదరాబాద్ మధ్య ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు రహదారి భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో జాతీయ రహదారి-44ను ఆరు లేన్లుగా అభివృద్ధి చేయనున్నారు. యాక్సెస్ కంట్రోల్డ్ హైవే కావడంతో వాహనాల ప్రవేశం, నిష్క్రమణకు నిర్దిష్ట పాయింట్లు మాత్రమే ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

**స్థానిక ప్రయాణాలకు ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్లు**

హైవే నిర్మాణంతో స్థానిక ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పరిధిలోని 77 కిలోమీటర్ల మేర రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల స్థానిక రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రధాన హైవేపై వాహనాల రాకపోకలు మరింత క్రమబద్ధంగా సాగుతాయని పేర్కొన్నారు.

**వారధులు, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణం**

ప్రాజెక్టులో భాగంగా రహదారి వెంబడి వివిధ నిర్మాణాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇందులో భాగంగా ఒక మేజర్ బ్రిడ్జి, 23 మైనర్ బ్రిడ్జిలు, 22 వెహికల్ అండర్‌పాస్‌లు, 11 లైట్ వెహికల్ అండర్‌పాస్‌లు, ఆరు ఫ్లైఓవర్లు, రెండు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (=ాదీం) నిర్మించనున్నట్లు తెలిపారు. - మిగతా3లో

# పెద్దలను గౌరవించే సమాజమే గొప్పది..!!



.....ఏపీ ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ.

.....సీనియర్ సిటిజన్లను గౌరవించడం మనందరి బాధ్యత

....అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్.

.....పెన్షన్ అదాలత్‌కు విశేష స్పందన

.....రెండో రోజు 75 పెన్షన్, 111 జీపీఎఫ్ అథరైజేషన్లు జారీ.

.....160 ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారం

**అనంతపురం, అక్టోబర్ 15: తెలుగు స్వరం.** ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని ఎ.పి. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ అండ్ ఎంటైటిల్మెంట్స్), ఆంధ్రప్రదేశ్ శాంతి ప్రియ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో రెండవ రోజు గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెన్షనర్లు, ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ హాజరయ్యారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్లను గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. పెద్దలను గౌరవించే సమాజం గొప్ప సమాజంగా నిలుస్తోందన్నారు. - మిగతా3లో

# ఎనీ ప్లేస్, ఎనీ సెంటర్... మన జండానే ఎగరాలి..!!

......స్థానిక సమరానికి కూటమి సై.. ప్రతీ పంచాయతీలోనూ జెండా ఎగరాల్సిందే.

....ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి






**మడకశిర అక్టోబర్ 15 తెలుగు స్వరం.** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించడమే లక్ష్యంగా మడకశిర ఎమ్మెల్యే కార్యాలయంలో ఐదు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలతో కీలక సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పరిశీలకులు (అబ్జర్వర్) యనమల సుధాకర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా లీగల్ సెల్ సెక్రెటరీ రాధాకృష్ణప్ప ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి పాల్గొన్నారు. అలాగే అన్ని మండలాల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, క్లస్టర్, కో-క్లస్టర్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, కూటమి కుటుంబ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. లక్ష్యం - కూటమి జెండా: రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి పంచాయతీలోనూ కూటమి పార్టీ జెండా ఎగరవేయడమే ధ్యేయంగా అందరూ ఐక్యంగా పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. కార్యకర్తలకు భరోసా: పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని భరోసా కల్పించారు. సమర్థులైన అభ్యర్థులు : క్షేత్రస్థాయిలో పట్టున్న సమర్థులైన అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలపాలని నాయకులకు స్పష్టమైన సూచనలు చేశారు.

# మున్సిపల్ పోరుకు వైసీపీ అభ్యర్థులు ఖరారు..

ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల సమరానికి వైసీపీ పూర్తిస్థాయిలో సిద్ధమైంది. పార్టీ అధ్యక్షుడు జగన్ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్ అభ్యర్థులను, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు ఛైర్మన్ అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం అధికారికంగా పత్రికా ప్రకటన ద్వారా అభ్యర్థుల పూర్తి జాబితాను విడుదల చేసింది. మొత్తం 27 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, సామాజిక సమీకరణాలు, మహిళా ప్రాతినిధ్యానికి పెద్దపీట వేసినట్లు స్పష్టమవుతోంది.



**7 కార్పొరేషన్లకు మేయర్ అభ్యర్థులు వీరే:**

వైసీపీ ప్రకటించిన జాబితా ప్రకారం, ఏడు కీలక నగర పాలక సంస్థలకు మేయర్ అభ్యర్థులను ఖరారు చేశారు.

విజయనగరం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): కోలగట్ల శ్రావణి (వైశ్య)

విశాఖపట్నం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): వరుదు కల్యాణి (కాపు వెలమ)

ఏలూరు (బీసీ): గంటా మోహన్ రావు (తూర్పు కాపు)

మచిలీపట్నం (బీసీ – మహిళ): లంకా జ్యోతి (తూర్పు కాపు)

ఒంగోలు (అన్‌రిజర్వ్‌డ్): కుప్పం ప్రసాద్ (వైశ్య)

నెల్లూరు (అన్‌రిజర్వ్‌డ్): ఆనం విజయ్ కుమార్ రెడ్డి (రెడ్డి)

కడప (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): బండి దీప్తిరెడ్డి (రెడ్డి)

మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఛైర్మన్ అభ్యర్థులు:

రాష్ట్రవ్యాప్తంగా 14 మున్సిపాలిటీలు, 6 నగర పంచాయతీలకు ఛైర్మన్ అభ్యర్థులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది.

**మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల జాబితా:**

ఇచ్ఛాపురం (బీసీ – మహిళ): పిలక రాజ్యలక్ష్మి (రెడ్డిక)

పలాస–కాశీబుగ్గ (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): తలసు శ్రీ పద్మ (కళింగ వైశ్య)

నర్సీపట్నం (బీసీ – మహిళ): చింతకాయల అనిత (కాపు వెలమ)

యలమంచిలి (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): బొద్దపు తులసి (కాపు)

తుని (బీసీ – మహిళ): పిట్ల రామ తులసి (శెట్టిబలిజ)

కొవ్వూరు (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): మన్నె పద్మ (కమ్మ)

రామచంద్రాపురం (బీసీ): చింతపల్లి నాగేశ్వరరావు (శెట్టిబలిజ)

కొండపల్లి (ఎస్సీ – మహిళ): నల్లమోతు తేజస్విని (మాదిగ)

తెనాలి (అన్‌రిజర్వ్‌డ్): మద్దాలి శేషాచలం (వైశ్య)

చీరాల (ఎస్సీ – మహిళ): డాక్టర్ ఇస్త్రార్ల షెర్లీ (మాల)

బద్వేల్ (అన్‌రిజర్వ్‌డ్): రాచపూడి వెంకట సాయి కృష్ణ (వైశ్య)

ప్రొద్దుటూరు (అన్‌రిజర్వ్‌డ్): పొర్రెడ్డి నరసింహారెడ్డి (రెడ్డి)

పులివెందుల (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): వైయస్ ప్రమీలమ్మ (రెడ్డి)

మదనపల్లె (బీసీ): జింకా చలపతి (బోయ)

**నగర పంచాయతీ ఛైర్మన్ అభ్యర్థులు:**

యలేశ్వరం (ఎస్సీ – మహిళ): బదిరెడ్డి ఆశాలత (మాదిగ)

వుయ్యూరు (ఎస్సీ): పైడముక్కల దివ్య (మాదిగ)

గురజాల (అన్‌రిజర్వ్‌డ్): పోలు వీరారెడ్డి (రెడ్డి)

కనిగిరి (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): పులి శాంతి రెడ్డి (రెడ్డి)

బుచ్చిరెడ్డిపాలెం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): షేక్ షకీలా బేగం (ముస్లిం)

కమలాపురం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): మార్జుల కవిత (రెడ్డి)

పార్టీ విడుదల చేసిన ఈ జాబితాలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించారు. మొత్తం 27 స్థానాల్లో 14 స్థానాలు మహిళలకే కేటాయించడం విశేషం. అదేవిధంగా, బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు కూడా గణనీయమైన సంఖ్యలో అవకాశాలు ఇచ్చారు. ఈ ప్రకటనతో ఆయా నగరాలు, పట్టణాల్లో ఎన్నికల సందడి అధికారికంగా మొదలైంది. పార్టీ ప్రకటించిన అభ్యర్థులు త్వరలోనే నామినేషన్లు దాఖలు చేసి, ప్రచార బరిలోకి దిగనున్నారు.

## పెద్దలను గౌరవించే సమాజమే గొప్పది..!!

-మొదటిపేజీ తరువాయి




ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది తమ సేవా కాలంలో ప్రభుత్వానికి అందించిన సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. జిల్లాలోని పెన్షనర్ల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప చొరవ అని ప్రశంసించారు. గత 70 సంవత్సరాల కాలంలో ఈ తరహా కార్యక్రమం తొలిసారిగా నిర్వహిస్తున్నట్లు తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. పెన్షనర్లు, ఉద్యోగుల సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. అంతకుముందు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ మాట్లాడుతూ, పెన్షనర్లు, జీపీఎఫ్ చందాదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా ఈ అదాలత్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో 75 పెన్షన్ అథరైజేషన్లు, 111 జీపీఎఫ్ అథరైజేషన్లు జారీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా పెన్షన్, జీపీఎఫ్, సీఎఫ్ఎంఎస్‌కు సంబంధించిన 160 ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారం అందించినట్లు తెలిపారు. ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమకు రావాల్సిన ప్రయోజనాలను పొందేలా చూడటంతో పాటు, ప్రస్తుతం సేవలో ఉన్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియతోపాటు, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కుశల్ కార్తిక్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఆశ్రిత నౌపాడ, కార్యాలయానికి చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పెన్షనర్లు, ఉద్యోగులకు అందించిన సేవలను ప్రశంసిస్తూ ప్రభుత్వ కళాశాలల రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ అనంతపురం పెన్షనర్స్ అసోసియేషన్, ఇతర ప్రతినిధులు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శ్రీమతి శాంతి ప్రియకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా, అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ రెసిడ్యువల్ బ్యాలెన్స్‌లకు సంబంధించి ఏజీ కార్యాలయం స్వయంగా చొరవ తీసుకుని, సంబంధిత వివరాలను పరిశీలించి, అర్హులైన చందాదారులకు అథరైజేషన్లు జారీ చేయడం అసాధారణమైన విషయమని వారు ప్రశంసించారు. ఉద్యోగులు స్వయంగా అభ్యర్థనలు సమర్పించకపోయినా, ఇలాంటి పెండింగ్ సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఏజీ కార్యాలయం ముందుకు రావడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. పెన్షనర్లు, ఉద్యోగుల సంక్షేమం పట్ల ఏజీ కార్యాలయం చూపిన ఈ చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెన్షనర్లు, ఉద్యోగులు ఏజీ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం విశేష విజయాన్ని సాధించింది. పెన్షన్, జీపీఎఫ్ సేవల్లో పారదర్శకత, వేగవంతమైన సేవలందించడం, పెన్షనర్ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి లక్ష్యాలకు ఈ అదాలత్ ఒక ముఖ్యమైనముందడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ట్రెజరీ డి.డి. రమణయ్య, సత్యసాయి జిల్లా డిడి నాగరాజారావు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ టీ.విజయకుమార్, సీనియర్ ఏవోలు వెంకా సురేష్, రమేష్, ఉమ్మడి జిల్లాల ఉద్యోగులు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 6 వే హైవే లో ...జల్సా జర్నీ..!!

-మొదటిపేజీ తరువాయి

**యుటిలిటీలు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు**

హైవే వెంబడి విద్యుత్ లైన్లు, నీటి పైప్‌లైన్లు, కేబుల్ కనెక్షన్లు వంటి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వర్షపు నీరు రహదారిపై నిల్వ ఉండకుండా ప్రధాన హైవే, సర్వీస్ రోడ్ల వెంబడి సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థను కూడా అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.

**కొత్తగా భూసేకరణ అవసరం లేదు**

జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన 60 మీటర్ల వెడల్పు భూమిని 2006--2007 కాలంలోనే సేకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కోసం కొత్తగా అదనపు భూమిని సేకరించాల్సిన అవసరం లేదని తెలిపారు. రహదారి పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆక్రమణలు గుర్తిస్తే, చట్టప్రకారం తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

డీపీఆర్ పూర్తయ్యాక టెండర్లు

ప్రస్తుతం జాతీయ రహదారి–44 విస్తరణ ప్రాజెక్టు వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (ఖూ=) తయారీ దశలో ఉందని కలెక్టర్ తెలిపారు. డీపీఆర్ ప్రక్రియ పూర్తవడానికి సుమారు ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం పట్టవచ్చని వివరించారు. అనంతరం టెండర్ల ప్రక్రియ చేపట్టి, నిబంధనల ప్రకారం పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలో రహదారి మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గడం, రోడ్డు భద్రత పెరగడం, స్థానిక రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెందడం వంటి ప్రయోజనాలు కలగనున్నాయి.

## ప్యాకేజ్డ్ తాగునీటి నాణ్యతపై ప్రత్యేక నిఘా పెట్టాలి!

పుట్టపర్తి, అక్టోబర్ 16 తెలుగు స్వరం.

ప్రజల ఆరోగ్యానికి అత్యంత కీలకమైన ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (ప్యాకెట్లు, బాటిళ్లలో విక్రయించే తాగునీరు) నాణ్యతపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) చైర్మన్ జి. సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. నాణ్యతలేని, కలుషితమైన తాగునీరు ప్రజలకు విక్రయించకుండా ఆహార భద్రత శాఖ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలను ఉల్లంఘించే తయారీ యూనిట్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత మరియు ఔషధ పరిపాలన కమిషనర్ కార్యాలయం 2026 అక్టోబర్ 13న జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ప్యాకేజ్డ్ మినరల్ వాటర్ తయారీ యూనిట్లలో నాణ్యతా లోపాలు వెలుగులోకి వచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్న వివరాల ప్రకారం, గత ఏడాది కాలంలో ఉత్తరప్రదేశ్‌లో 811 తయారీ యూనిట్లపై తనిఖీలు నిర్వహించగా, సేకరించిన 660 నీటి నమూనాల్లో 176 నమూనాలు సూక్ష్మజీవ సంబంధిత పరీక్షల్లో ఆరోగ్యానికి హానికరమైనవిగా గుర్తించబడ్డాయి. మరో 337 నమూనాలు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని పేర్కొన్నారు. కొన్ని నమూనాల్లో ఈ–కోలై కోలిఫామ్ బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు గుర్తించినట్లు వెల్లడించారు. ఈ వివరాలు ప్యాకేజ్డ్ తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఎంత అవసరమో స్పష్టం చేస్తున్నాయని సురేష్ కుమార్ పేర్కొన్నారు. కలుషిత నీటిని వినియోగించడం వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తక్కువ ధరకు లభించే బాటిల్ వాటర్‌ను నమ్మకంతో కొనుగోలు చేస్తున్నందున వాటి నాణ్యతకు హామీ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. భి ఐ ఎస్ ధ్రువీకరణ,నిబంధనల అమలుపై స్పష్టత అవసరం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో కొత్త ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తయారీ యూనిట్లకు భి ఐ ఎస్ ధ్రువీకరణకు సంబంధించిన నిబంధనలను అమలు చేయాలని, ఇప్పటికే పనిచేస్తున్న యూనిట్లు 2027 మార్చి 31లోపు నిర్దేశిత ధ్రువీకరణ పొందాలని పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్యాకేజ్డ్ తాగునీటి తయారీ, సరఫరా, విక్రయాలకు వర్తించే ప్రస్తుత నిబంధనలను సంబంధిత శాఖలు స్పష్టం చేయాలని క్యాప్కో కోరుతోంది. అన్ని తయారీ యూనిట్లు వర్తించే నాణ్యతా ప్రమాణాలు, లైసెన్సింగ్ నిబంధనలు, పారిశుద్ధ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తోంది.

**క్యాప్కో ప్రధాన డిమాండ్లు**

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తయారీ యూనిట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. తయారీ కేంద్రాల్లో నీటి శుద్ధి పరికరాలు, ఫిల్టర్లు, యువి ట్రీట్‌మెంట్, ఓజోనేషన్ సదుపాయాలు, నీటి నిల్వ విధానాలు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించాలి. ప్యాకేజ్డ్ తాగునీటి నమూనాలను క్రమం తప్పకుండా సేకరించి, గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లో పరీక్షలు నిర్వహించాలి. నాణ్యతా ప్రమాణాలను ఉల్లంఘించే యూనిట్లపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. ప్యాకేజ్డ్ తాగునీటి లేబులింగ్, తయారీ వివరాలు, నాణ్యతా ప్రమాణాలు, వర్తించే ధ్రువీకరణలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలి. ప్రతి జిల్లా కేంద్రంలో ఆధునిక ఆహార పరీక్షా ప్రయోగశాలను ఏర్పాటు చేయాలి. తాగునీటితో పాటు పాలు, వంట నూనెలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించే సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలి. జిల్లా ఆహార భద్రత అధికారులతో పాటు వినియోగదారుల సంఘాలను భాగస్వాములుగా చేసుకుని నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి.

కల్తీ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడం ప్రజారోగ్య పరిరక్షణలో అత్యంత ముఖ్యమైన బాధ్యత అని జి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. నీటి నాణ్యత విషయంలో నిర్లక్ష్యం కారణంగా ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడకముందే ప్రభుత్వం, సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. వినియోగదారులకు విక్రయించే ప్రతి బాటిల్ తాగునీరు వర్తించే నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధానాలకు తావుండకూడదు. ప్యాకేజ్డ్ తాగునీటి తయారీ నుంచి విక్రయం వరకు సమర్థవంతమైన తనిఖీలు నిర్వహించాలి. ప్రతి జిల్లా కేంద్రంలో ఆధునిక ఆహార పరీక్షా ప్రయోగశాలలు ఏర్పాటు చేసి, కల్తీ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలి" అని క్యాప్కో చైర్మన్ జి. సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## కూటమి పార్టీల సీట్ల సర్దుబాటు ఖరారు

-మొదటిపేజీ తరువాయి

ప్రకారం కూటమి భాగస్వామ్య పక్షాలకు కేటాయించిన స్థానాల వివరాలు ఇలా ఉన్నాయి.

**కార్పొరేషన్ల వారీగా పంపకాలు**

రాష్ట్రంలోని కీలకమైన మున్సిపల్ కార్పొరేషన్ల పంపకాల్లో తెలుగుదేశం పార్టీ పైచేయి సాధించింది. మొత్తం కార్పొరేషన్లలో టీడీపీ 11 స్థానాల్లో, జనసేన 4 స్థానాల్లో, బీజేపీ 2 స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దించనున్నాయి.

తెలుగుదేశం పార్టీ (11): విజయనగరం, గ్రేటర్ విశాఖపట్నం, మచిలీపట్నం, మంగళగిరి–తాడేపల్లి, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూలు, తిరుపతి, చిత్తూరు.

జనసేన పార్టీ (04): శ్రీకాకుళం, కాకినాడ, ఏలూరు, విజయవాడ.

భారతీయ జనతా పార్టీ (02): రాజమండ్రి, అనంతపురం.

మున్సిపాలిటీల కేటాయింపు ఇలా : ఉమ్మడి జిల్లాల వారీగా, స్థానిక ప్రాధాన్యతలను బట్టి మున్సిపాలిటీలను కేటాయించారు.

జనసేన పోటీ చేసే మున్సిపాలిటీలు (21) : ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలతో పాటు రాయలసీమలోని కొన్ని కీలక పురపాలక సంఘాలను జనసేన కైవసం చేసుకుంది.

ఉత్తరాంధ్ర : పాలకొండ, రాజాం, సాలూరు.

## గెలుపు గుర్రాలకే కౌన్సిలర్ టికెట్లు

మైనారిటీలకు సముచిత ప్రాధాన్యత.. మున్సిపల్ వైస్ ఛైర్మన్ పదవి మైనారిటీలకే

కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి: మంత్రి సవిత



**పెనుకొండ అక్టోబర్ 15 తెలుగు స్వరం:** పెనుకొండలోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయంలో మైనారిటీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న అభ్యర్థులకే కౌన్సిలర్ టికెట్లు కేటాయిస్తామని తెలిపారు. ముస్లిం మైనారిటీలకు ఐదు కౌన్సిలర్ స్థానాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో మైనారిటీలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నామని, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పదవిని కూడా మైనారిటీలకే కేటాయిస్తామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు విభేదాలకు తావివ్వకుండా ఐక్యంగా పనిచేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఛైర్మన్ పదవితో పాటు మొత్తం 23 వార్డుల్లోనూ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని మంత్రి సవిత కోరారు. ఈ సమావేశంలో పెనుకొండ పట్టణానికి చెందిన మైనారిటీ నాయకులు, పెనుకొండ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోమందేపల్లి సంతలో పశువుల బెడద

**పశువులను గోశాలకు తరలించాలి–**

**ఆర్సీపీఐ మండల కార్యదర్శి షబ్బీర్ డిమాండ్**






**సోమందేపల్లి అక్టోబర్ 15 తెలుగు స్వరం:** సోమందేపల్లి మండల కేంద్రంలోని వారపు సంతలో ఆవులు, ఎద్దులు విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గురువారం నిర్వహించే వారపు సంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. మార్కెట్ ప్రాంతం జనంతో కిటకిటలాడే సమయంలో పశువులు రోడ్లపై, దుకాణాల మధ్య సంచరిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దసరా పండుగ సందర్భంగా మార్కెట్‌లో రద్దీ మరింత పెరగడంతో పశువుల సంచారం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. సంతకు వచ్చే మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు పశువుల మధ్య నుంచి వెళ్లేందుకు భయపడుతున్నారు. ఆవులు, ఎద్దులు ఒక్కసారిగా మీదకు వస్తే గాయాలపాలయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువుల వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలో పశువుల సంచారాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గురువారం సంతకు వచ్చే ప్రజలకు భద్రత కల్పించడంతోపాటు, వ్యాపారులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వీధుల్లో, మార్కెట్ ప్రాంతంలో తిరుగుతున్న ఆవులు, ఎద్దులను గుర్తించి గోశాలకు తరలించాలని ఆర్సీపీఐ మండల కార్యదర్శి కామ్రేడ్ ఎస్. షబ్బీర్ డిమాండ్ చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పశువుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే చర్యలు తీసుకోవడం ఎంతో అవసరమని షబ్బీర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సమరానికి కూటమి సై..

## ప్రతీ పంచాయతీలోనూ జెండా ఎగరాల్సిందే :

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**అమరాపురం: అక్టోబర్ 15, తెలుగు స్వరం,** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించడమే లక్ష్యంగా మడకశిర ఎమ్మెల్యే కార్యాలయంలో ఐదు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలతో కీలక సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పరిశీలకులు అబ్జర్వర యనమల సుధాకర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా లీగల్ సెల్ సెక్రెటరీ రాధాకృష్ణ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి పాల్గొన్నారు. అలాగే అన్ని మండలాల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, క్లస్టర్, కో–క్లస్టర్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, కూటమి కుటుంబ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. లక్ష్యం – కూటమి జెండా:లి రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి పంచాయతీలోనూ కూటమి పార్టీ జెండా ఎగరవేయడమే ధ్యేయంగా అందరూ ఐక్యంగా పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. కార్యకర్తలకు భరోసా: పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని భరోసా కల్పించారు. సమర్థులైన అభ్యర్థులు క్షేత్రస్థాయిలో పట్టున్న సమర్థులైన అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలపాలని నాయకులకు స్పష్టమైన సూచనలు చేశారు.

### పెనుకొండలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

# అల్లర్లు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు

**పెనుకొండ అక్టోబర్ 15 తెలుగు స్వరం:** స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం పెనుకొండలో పర్యటించిన ఆయన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలతోపాటు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, అభ్యర్థులు, వారి అనుచరుల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల సామగ్రి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. అల్లర్లు, గొడవలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట భద్రత కల్పిస్తామని తెలిపారు.



ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, పెనుకొండ సీఐ శేఖర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## పరిగి జడ్పీటీసీ ఎన్నికల వేళ రాజకీయ వేడి.!

**జడ్పీటీసీ అభ్యర్థిత్వ రేసులో సీగుపల్లి నాగప్ప పేరు**

**మంత్రి నారా లోకేశ్‌తో నాగప్పకు ఉన్న సన్నిహిత సంబంధాలపై స్థానికంగా చర్చ**





**పరిగి అక్టోబర్ 15 తెలుగు స్వరం:** రాబోయే జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పరిగి మండలంలో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. జడ్పీటీసీ అభ్యర్థిగా ఎవరికి అవకాశం దక్కనుందనే అంశం స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన సీగుపల్లి నాగప్ప పేరు తెరపైకి రావడంతో ఆయన అభ్యర్థిత్వంపై చర్చ సాగుతోంది. పరిగి జడ్పీటీసీ స్థానానికి బీసీ రిజర్వేషన్ కేటాయించడంతో ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులు అభ్యర్థిత్వంపై ఆశలు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో సీగుపల్లి నాగప్పకు పార్టీ టికెట్ లభించవచ్చనే ప్రచారం స్థానికంగా వినిపిస్తోంది. దీంతో పరిగి మండలంలో జడ్పీటీసీ అభ్యర్థి ఎంపికపై రాజకీయ ఆసక్తి నెలకొంది

**నాగప్పకు మంత్రి లోకేశ్‌తో ఉన్న పరిచయాలపై చర్చ**

సీగుపల్లి నాగప్పకు మంత్రి నారా లోకేశ్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిచయాలు ఆయన అభ్యర్థిత్వానికి ఏ మేరకు దోహదపడతాయన్న అంశంపై ఆసక్తి వ్యక్తమవుతోంది. అయితే ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి సమాచారం వెలువడలేదు. పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయంపైనే నాగప్పకు అవకాశం దక్కుతుందా లేదా అన్నది ఆధారపడి ఉంది.

**పార్టీ నిర్ణయంపై ఆశావహుల్లో ఆసక్తి**

పరిగి జడ్పీటీసీ టికెట్ కేటాయింపు విషయంలో పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. సామాజిక సమీకరణాలు, స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ కోసం నాయకులు చేసిన కృషి వంటి అంశాలు అభ్యర్థి ఎంపికలో ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉంది. దీంతో టికెట్ ఆశిస్తున్న నాయకులు పార్టీ అధిష్ఠానం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. సీగుపల్లి నాగప్పకు పార్టీ అవకాశం కల్పిస్తుందా? లేక ఇతర ఆశావహుల పేర్లను పరిశీలిస్తుందా? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉంది. అభ్యర్థిత్వంపై జరుగుతున్న ప్రచారానికి పార్టీ అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే స్పష్టత రానుంది. మొత్తంగా పరిగి జడ్పీటీసీ టికెట్ ఎవరికి దక్కుతుందన్న అంశం స్థానిక రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అభ్యర్థిత్వ చర్చల్లో సీగుపల్లి నాగప్ప పేరు ఎక్కువగా వినిపిస్తున్న నేపథ్యంలో పార్టీ నాయకత్వం నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## పెనుకొండలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు కొత్త రోడ్డు

**యూనియన్ బ్యాంక్ సర్కిల్ నుంచి కోటగోడ వరకు రోడ్డు అభివృద్ధికి సన్నాహాలు**



**పెనుకొండ అక్టోబర్ 15 తెలుగు స్వరం:** పెనుకొండ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా రోడ్డు అభివృద్ధి పనులకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి సవిత సూచనల మేరకు పెనుకొండ మెయిన్ రోడ్డులోని నూతన యూనియన్ బ్యాంక్ సర్కిల్ నుంచి ఊరు వాకిలి ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలోని కోటగోడ వరకు రహదారి అభివృద్ధికి చర్యలు చేపట్టారు. ఈ పనుల్లో భాగంగా రహదారికి ఇరువైపులా ఉన్న పొదలు, ఇతర అడ్డంకులను తొలగించే జంగిల్ క్లియరెన్స్ పనులను పూర్తి చేశారు. రోడ్డు అభివృద్ధి పనులు పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు వాహనదారులు, పాదచారులకు రాకపోకలు సులభతరం కానున్నాయి. ప్రధాన రహదారిపై ఒత్తిడి తగ్గి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపడుతున్నట్లు పెనుకొండ పట్టణ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీకి చెందిన టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరి శక్తిపీఠంలో వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు

**5వ రోజు దుర్గామాత అలంకరణలో మహేశ్వరిదేవి**



**పెనుకొండ అక్టోబర్ 15 తెలుగు స్వరం:** పెనుకొండ మండలం చంద్రగిరి గ్రామంలోని శ్రీగిరి శక్తిపీఠం శరన్నవరాత్రి ఉత్సవాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఐదో రోజు అమ్మవారిని మహేశ్వరి దేవి దుర్గామాత అలంకరణలో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పీఠాధిపతి దేవేంద్ర స్వామి ప్రత్యేక హోమాలు నిర్వహించి అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారి అనుగ్రహం పొందేందుకు భక్తులు ఆలయానికి చేరుకుని భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహించారు. వేదమంత్రాలు, పూజా కార్యక్రమాల మధ్య ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## నేడు వైకాపా విస్తృత స్థాయి సమావేశం

**ప్రతి పంచాయతీలో వైయస్సార్ పార్టీ జెండా ఎగరాలి.**



**అమరాపురం అక్టోబర్ 15, తెలుగు స్వరం,** మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు మాజీ సర్పంచ్ గోవిందప్ప ఇంటి ఆవరణం నందు నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ త్రిలోక్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోఆర్డినేటర్ మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షులు హెచ్ కె ఆర్ డెవలపర్స్ అధినేత హాలుకూరు కాంతరాజు, నియోజకవర్గ పరిశీలకులు రఘునాథ్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతి పంచాయతీలో జెండా ఎగరాలని లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంతరాజు తెలిపారు. వైయస్సార్ పార్టీ తరపున పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న ఆశావహులందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావలసిందిగా కోరడమైనది. ఈ సమావేశంలో పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకున్న వారి జాబితాను తదుపరి పరిశీలన నిమిత్తం పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుంది. కావున మండలంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆశావహులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా హాలుకూరు కాంతరాజు కోరారు.

## అన్నపూర్ణేశ్వరి గా చౌడేశ్వరి అమ్మవారు

**-- ప్రత్యేక పూజల్లో డీసీ ఈశ్వరయ్య దంపతులు**




**సోమందేపల్లి, అక్టోబర్,15 తెలుగు స్వరం :** మండల కేంద్రంలోని గ్రామ దేవత శ్రీ చౌడేశ్వరి అమ్మవారు అన్నపూర్ణేశ్వరి గా భక్తుల కు దర్శనం కల్పించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహిస్తున్నారు. అర్చకులు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరి గా అలంకరణ చేశారు. ఆలయ ధర్మకర్త డీసీ ఈశ్వరయ్య, గురువారం అమ్మవారికి దసరా నవ రాత్రులు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీసీ ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు భక్తులకు ప్రసాదం ప్రసాదం పంపిణీ చేశారు.

## భక్తిశ్రద్ధలతో భగవాన్ శ్రీ సత్యసాయి చిత్రపటం ఊరేగింపు

**మామిళ్లకుంట్లపల్లిలో ప్రత్యేక పూజలు.. భజనలతో ఆధ్యాత్మిక సందడి**





**ఓబులదేవరచెరువు, అక్టోబర్ 16 (తెలుగు స్వరం):** శ్రీ సత్యసాయి బాబా వారి భక్తి మార్గాన్ని చాటుతూ ఓబుల దేవర చెరువు మండల కేంద్రంలోని మామిళ్లకుంట్లపల్లిలో గురువారం భగవాన్ శ్రీ సత్యసాయి చిత్రపటాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మామిళ్లకుంట్లపల్లి సత్యసాయి భజన మండలి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన మండలి సభ్యులు, భక్తులు కలిసి భజనలు చేస్తూ గ్రామంలో చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా సేవా సమితి సభ్యులతో పాటు కదిరి సేవా సమితి సభ్యులు, మామిళ్లకుంట్లపల్లి భజన మండలికి చెందిన 20 మందికి పైగా సభ్యులు పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

**ఆరు మండలాల్లో 16 గ్రామాల్లో సేవా కార్యక్రమాలు**

ఈ సందర్భంగా కదిరి శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ సత్యసాయి బాబా ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు, భజనల ద్వారా ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందిస్తున్నట్లు తెలిపారు. కదిరి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆరు మండలాల్లో 16 గ్రామాల్లో సత్యసాయి సేవా భజన మండళ్లు పనిచేస్తున్నాయని వివరించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవ, మానవత్వం వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భజన మండళ్లు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. చిత్రపటం ఊరేగింపులో పాల్గొన్న భజన మండలి సభ్యులు, భక్తులకు మామిళ్లకుంట్లపల్లికి చెందిన ఎద్దుల నరేంద్ర రెడ్డి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మామిళ్లకుంట్లపల్లి గ్రామంతో పాటు బీసీ కాలనీకి చెందిన భక్తులు పాల్గొని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా పట్ల తమ భక్తిని చాటుకున్నారు. భజనలు, ప్రత్యేక పూజలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## పరిగి జడ్పీటీసీ టికెట్ వాల్మీకి వర్గానికి కేటాయించాలి-- సీగుపల్లి నాగప్ప

**టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజుకు నాగప్ప వినతి**



**పరిగి అక్టోబర్ 15 తెలుగు స్వరం:** పరిగి మండల జడ్పీటీసీ అభ్యర్థి టికెట్‌ను వాల్మీకి సామాజిక వర్గానికి కేటాయించాలని వాల్మీకి జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీగుపల్లి నాగప్ప తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం మడకశిరలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజును కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగప్ప మాట్లాడుతూ.. పరిగి మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఎంతోకాలంగా కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ గ్రామస్థాయిలో పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తల సేవలను గుర్తించి రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వాల్మీకి సామాజిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ఆ వర్గం రాజకీయంగా మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. జడ్పీటీసీ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కీలకమని నాగప్ప పేర్కొన్నారు. పరిగి మండల జడ్పీటీసీ టికెట్ కేటాయింపులో వాల్మీకి సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని పార్టీ అధిష్ఠానాన్ని విజ్ఞప్తి చేశారు. సామాజిక సమీకరణాలతో పాటు పార్టీ కోసం పనిచేస్తున్న తన సేవలను పరిగణనలోకి తీసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## నేడు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ

**మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరు.. స్థానిక ఎన్నికలపై నాయకులు, కార్యకర్తలతో సమావేశం**

**ఓబులదేవర చెరువు, అక్టోబర్ 16 (తెలుగు స్వరం):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాజు నాయుడు పిలుపునిచ్చారు.ఓబులదేవర చెరువులోని స్థానిక వెంకటసాయి ఐటీఐలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరుకానున్నట్లు నాయకులు వెల్లడించారు.గుర్తింపు కార్డుల పంపిణీ అనంతరం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సన్నద్ధత, పార్టీ శ్రేణుల భాగస్వామ్యం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సకాలంలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.


Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881